# శ్రీ సాయి గురుపాదుకా ప్రతిష్ట

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



షిర్డీలో ఒక వేప చెట్టు కింద ఎక్కడినుంచో వచ్చి ఎవరో తెలియని ఒక యువకుడు నిరంతరము ధ్యానం చేస్తూ ఉండేవాడు. ఎంత ఎండ ఉన్న , ఎముకలు కొరికే చలి వేస్తున్న రాత్రింబవళ్ళు ఆ వేప చెట్టు కిందనే కూర్చొని ధ్యానం చేస్తూ ఉండేవాడు. షిరిడి గ్రామస్తులు చూసి జాలిపడి ఏపైనా తినే పదార్థాలు ఇచ్చిన తీసుకునేవారు. ఎవరు ఎం మాట్లాడించిన మాట్లాడేవాడు కాదు. షిర్డీ ప్రజలు ఇచ్చిన భోజన పదార్థాలపై క్రిమికీటకాదులు వాళుతున్న ,పశువులు పక్షులు వచ్చి తింటున్న ఏమీ అనేవాడు కాదు. ఎప్పుడో ఆకలి వేస్తే అందులో నుండి ఏదో కొంత మాత్రమే తినేవాడు. ఆ యువకుడి గురుంచి షిరిడి గ్రామంలో ప్రజలు ఇలా అనుకున్నారు. ఆ యువకుడు ఎవరు మహా తేజస్సుతో వెలిగిపోతున్న ఎప్పుడు చూడు నిరంతరం ధ్యానం లోనే ఉంటాడు. షిరిడిలో ఈ విషయం ఆ నోట ఈనోట చేరి అందరూ మాట్లాడుకోవడం జరిగింది.శిరిడీ గ్రామ దేవత ఖండోభా. ఒక ఖండోభా ఉత్సవంలో ఆ ఆలయపూజారి అయిన మహాల్సాపతి పై ఖండోభా ఆవహించి కూడా సామాన్యుడు కాదు ఆ వేప చెట్టు క్రింద త్రవ్వమని ఒక బండరాయి వస్తుంది దానిని తొలగిస్తే మీకు తెలుస్తుంది అని చెప్పడంతో అందరు వెళ్లి వేప చెట్టు క్రింద త్రవ్వి చూసినప్పుడు అక్కడ ఒక గృహ కనిపించింది అందులో నాలుగు దీపాలు వెలుగుతూ ఉన్నాయి. ఒక రుద్రాక్ష మాల మరియు ఎవరో తపస్సు చేసిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. అంతటిలో పన్నెండేళ్ల యువకుడైన బాలుడు వచ్చి ఇది నా గురుస్థాస్ ఇది ఎందుకు తొలగించారు.మూసివేయండి అనడంతో ఆ భూగృహాన్ని మూసివేసారు. ఆరోజు నుండి షిర్డీ ప్రజలు ఆ వేపచెట్టు క్రింద ఉన్న స్థలాన్ని గౌరవించడం,నమస్కరించడం చేస్తూ ఉండేవారు.

శ్రీ సాయిబాబా బాలుడిగా  షిరిడీలో ప్రవేశించిన దానికి గుర్తుగా బాయి కృష్ణజీ, దీక్షిత్ లు శ్రీసాయిబాబా వారి పాదుకలను (పాలరాతి పాదుకలు)షిరిడీకి తీసుకొనివచ్చి వేప చెట్టుక్రింద ప్రతిష్టించారు. పాలరాతి పాదుకలను వారు ఉపాసనీ మహారాజుగారి చేత ప్రతిష్టించాలని ఆయనను ఆహ్వానించారు. ఉపాసనీ మహరాజు పాదుకలను 1912 వ సంవత్సరములో  శ్రావణ పూర్ణిమ రోజున వేపచెట్టుక్రింద ప్రతిష్టించి దానికి "గురుస్థాస్" అని పేరు పెట్టారు. శ్రీసాయిబాబా అక్కడకు వచ్చి "ఇవి భగవంతుని పాదుకలు" అన్నారు. శ్రీసాయిబాబా ఎప్పుడూ వాటిని  తన పాదుకలు అని చెప్పుకోలేదు.  "ఈ భగవంతుని పాదుకలు పూజించండి. గురు శుక్రవారములలో ఈ పాదుకలకు అగరుబత్తీలను, సాంబ్రాణి ధూపం వేసినచో భగవంతుని అనుగ్రహమును పొందగలరు" అని శ్రీసాయిబాబా స్వయంగా అన్నారు. ఈ కారణంగా పాదుకలకు మనము ఎంతటి ప్రాముఖ్యాన్నివ్వాలో వాటిని మనము దర్శించుకుంటప్పుడు మన మనసులో ఎటువంటి భావాన్ని కలిగి ఉండాలో అవి సాక్షాత్ భగవంతుని పాదుకలు.

**పాదుకలు వృతంతం:-** “ఇవి శ్రీమహావిష్ణువు పాదుకలు వీటిని వేప చెట్టుక్రింద ప్రతిష్టించండి.

షిరిడి లో గురుస్థాస్ వద్ద ఉన్న  పాదుకలు ప్రతిష్టించబడి నేటికి 108 సంవత్సరాలు అవుతుంది.

శ్రీ ఉపసాని బాబా శ్రీ సాయి మహిమ్నాస్తోత్ర రచన జరిగి కూడా నేటికి 108 సంవత్సరాలు అవుతుంది.

పత్రి నారాయణరావు గారు రచించిన (షిర్డీ సంస్థాన్ వారు ప్రచురించిన గ్రంథం)శ్రీసాయి సత్చరిత్ర 5వ అద్యాయంలో ఈ పాదుకలు గురుంచి ప్రస్థావించబడినది.

**ఈ పాదుకలవృత్తాంతాన్ని గురించిన విశేషాలను తెలుసు కుందాం:-**

ముంబాయి నివాసి డాక్టరు రామారావు కొఠారి గారు 1912 లో షిరిడి సందర్శించుకున్నారు. వారి వైద్య సహాయకుడూ (పేరు తెలియదు)మరొక మిత్రుడు భాయా క్రిష్ణ జీ ఆలీ బాగ్ కర్ ఎంతో కాలంగా సాయి మార్గంలో వుంటూ షిరిడీ చాలాసార్లు వచ్చారు. ఆ క్రమం లోనే డాక్టర్ రామారావు కొఠారి గారితో కలసి 1912 లో షిరిడి మరొకసారి దర్శించుకున్నారు.సగుణ్ మేరు నాయక్, కమలాకర్ దీక్షిత్, ఆలీబాగ్ కర్ మరియు పేరు తెలియని వైద్య సహాయకుడూ ఒక రోజు సాయంకాలం మాట్లాడుకుంటూ వుండగా వారి మాటలలో శ్రీసాయిబాబా వారు మొట్టమొదటిసారి షిరిడి లో వేపచెట్టు క్రింద కనిపించిన విషయాన్ని మాట్లాడుకున్నారు.ఈ మాటలు ఆరోజుల్లో సాఠేవాడాకు(ఇప్పుడు ప్రస్తుతం వేపచెట్టు గురుస్థాన్ మాత్రం ఉన్నాయి.) అనుకుని వున్న వేపచెట్టు క్రింద ప్రదేశంలో, అక్కడ శ్రీసాయిబాబా కూర్చుని ధ్యానం చేసేవారని అందుకు గుర్తుగా అక్కడ పాదుకలను ప్రతిష్టించాలని , ఆ ప్రాంతాన్ని పూజించాలని అప్పటికప్పుడు నిర్ణయించుకున్నారు. వెంటనే ఆలిబాగ్కర్ కరుకగా వున్న ఒక సాధారణ రాయి తో పాదుకలు తయారు చేయించి తెచ్చాడు. 'ఈ పాదుకలను నిజంగా ఇక్కడ ప్రతిష్టించాలని అనుకుంటున్నారా? నా యజమాని అయిన డాక్టరు కొఠారి గారికీ విషయము తెలిస్తే వారు పాలరాయి తో పాదుకలను ఎంతో ఆనందం గా తయారు చేయించేవారే' అని వైద్యసహాయకుడన్నారు. డాక్టర్ కొఠారి గారి కి ఈ విషయం తెలియచేశారు. ఆయన పాలరాతి పాదుకల

నమూనాను తయారు చేయించి షిరిడీకి తీసికుని వచ్చారు. డాక్టర్ కోఠారి ఉపాసనీ గారికి సన్నిహితుడైనందువలన పాదుకల నమూనా చిత్రాన్ని ఆయనకు చూపి తమ ఆలోచనను తెలిపారు. 'మీ ఈ ఆలోచన చాలా గొప్పది. కేవలం వట్టి పాదుకలను మాత్రమే ప్రతిష్టించకుండా, ఆ పాదుకల పై శంఖం, చక్రం, గద మరియూ పద్మం నమూనాలను చెక్కించితే మరింత అందంగా వుంటుంది' అని వారికి ఉపాసినీ గారు సూచించారు. పాదుకలను నేల మీద ప్రతిష్టించకూడదు, నలువైపులా పాలరాయి తో నిర్మించబడిన ఎత్తైన గట్టువంటిది కట్టి దాని మీద ప్రతిష్టించి, ముందుభాగంలో వేపచెట్టు పవిత్రతనూ, సద్గురు సాయిబాబా వారి దర్శనం వలన కలిగే అధ్భుత అనుభూతిని గురించి వివరించే శ్లోకాలను చెక్కిస్తే బాగుంటుందని కూడా ఉపాసనీ గారు సూచించారు. డాక్టర్ కోఠారి గారు ఉపాసనీ గారి సూచనలను ఎంతో ఆనందంగా గౌరవించి వారి అనుమతి ప్రకారం అంగీకరించారు.శంఖ, చక్ర, గదా పద్మాలు మహావిష్ణువు తన నాలుగు హస్తాలలో ధరించి వుంటారు. శంఖంలో నుండి వచ్చే ధ్వని శబ్దం ఓంకారాన్ని వినిపిస్తుంటుంది. భగవంతుడ్ని నాద లేదా శబ్ధ బ్రహ్మగా తెలియచేస్తుంది . చక్రం సంసార జీవన చక్రానికి గుర్తు. అలాగే గద బుద్ధికుసలతకీ, పద్మం స్వచ్ఛతకీ, అలౌకికమైన శాంతికి చిహ్నాలు గా పోలుస్తూవుంటారు.పాదుకను ప్రతిష్టించే గట్టుకి ముందు భాగాన ఉపాసనీ బాబా గారు వ్రాసిన శ్రీ సాయినాధ మహిమానిత స్త్రోత్రం లోని 'అరుచి, చేదు అనే సహజ గుణాలను కోల్పోయి అమృతతుల్యమై, కల్పవృక్షం గా మారిన వేపచెట్టు దిగువన నిరంతరం నివసించి వున్నటువంటి సద్గురు సాయినాధునికి శిరసు వంచి నమస్కరిస్తున్నాను' అనే అర్ధాలు వచ్చే 4 వ శ్లోకం “సదా నింబవృక్షస్య మూలాధివాసాత్, సుధాస్రావిణం తిక్తమప్య ప్రియంతం, తరుం

కల్పవృక్షాధికం సాధయంతం, నమామీశ్వరం సద్గురుం సాయినాధం" చెక్కబడింది. డాక్టర్ కొఠారి పాదుకలను అందంగా పాలరాతి తో చేయించి షిరిడికి పంపారు. ఆ పాదుకలు రెండు రోజుల పాటు ఖండోబా మందిరంలో వుంచడం జరిగింది. "శ్రావణ శుద్ధ పౌర్ణమి అనగా ఇటు వంటి రోజున వేపచెట్టు క్రింద పవిత్రమైన భగవంతుని పాదుకలను ప్రతిష్టించవలసింద" ని శ్రీసాయిబాబా ఆదేశించారు. శ్రావణ పౌర్ణమి శుభదినాన ఉదయం 11 గంటలకు ఖండోబా మందిరం వద్దనుండి పాదుకలను గోవింద కమలాకర్ దీక్షిత్ తన తలపైన పెట్టుకొని ఊరేగింపుగా ద్వారకామాయి వద్దకు తీసికుని వెళ్ళి బాబా పాదాల వద్ద వుంచడం ఉంచారు.శ్రీసాయిబాబా వారు స్వయంగా పాలరాతి పాదుకలను తన పవిత్రహస్తాలను పాలరాతి పాదుకల పైన ఉంచి "ఇవి భగవంతుని పాదుకలు. వీనిని వేపచెట్టు క్రింద ప్రతిష్టించండి" అన్నారు.

పాశా శేర్ అనే బొంబాయికి చెందిన పార్శీ భక్తుడు 25 రూపాయలను మనీ ఆర్డర్ ద్వారా ఆలీబాగ్ కర్ పేరున శ్రీసాయిబాబాకు దక్షిణ గా పంపించాడు. ఈ మనీ ఆర్డర్ పాదుకల ప్రతిష్ట కు ముందురోజు న అందుకున్న ఆలీబాగ్కర్ శ్రీసాయిబాబా వారికి అందజేసారు. 'రేపటి పాదుకా ప్రతిష్టా కార్యక్రమానికి ధనం అవసరం పడుతుంది కదా, ఈ డబ్బు వుండనీ' అని సాయిబాబా అన్నారు. డాక్టర్ కొఠారి మాత్రం డబ్బు పంపలేదు.ఉపాసనీ, జోగ్, భాటే మరియు దాదాకేల్కర్ వంటి ఎందరో భక్తులు ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిష్టకూ ఆతర్వాత సంతర్పణ కూ 100 రూపాయలు ఖర్చయింది. సాయిబాబా 25 రూపాయలు యివ్వగా, ఆలీబాగ్ కర్, వాసుదేవ్, అప్పాజీ, సాఠే మరియూ కమలాకర్లు కలిసి 75 రూపాయలు యిచ్చారు. నాలుగు వేదాలకు ప్రతీకలుగా నలుగురు బ్రాహ్మణులు కోపర్గాప్ నుండి వచ్చి, ప్రతిష్టా కార్యక్రమాన్ని

నిర్వహించారు. గ్రామస్తులందరూ ఎంతో ఆనందంతో ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.అక్కల్ కోట మహరాజ్ వారు ఆలీబాగ్ కర్ ఆరాధ్య దైవం అయినందువలన ఆలీబాగ్ కర్ అక్కడికి వెళ్ళాలనుకున్నాడు. అప్పుడు బాబా "అరె, అక్కల్ కోటలో ఎముందిప్పుడు? అక్కడికి యెందుకు వెలుతున్నావు? స్వామీ సమర్ధ షిరిడీ లోనే యిక్కడే కొలువైవున్నారు" అనడంతో భాయి ఆలీబాగ్ కర్ అక్కల్ కోటకు వెళ్ళడం మానుకుని, అప్పటినుండి షిరిడికి తరచుగా వస్తూవుండేవాడు.

శ్రీసాయి సచ్చరిత్ర, తెలుగు, శ్రీ ప్రత్తి నారాయణరావు గారందించిన వివరాలను బట్టీ షిరిడి లో గురు పాదుకల ప్రతిష్ట జరిగి ఈ సంవత్సరం శ్రావణ పౌర్ణమి కి నూటఎనిమిది సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సంవత్సరం శ్రావణ పౌర్ణమి (03.8.2020).


సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019

స్తవన మంజరి, సచ్చరిత్ర,విష్ణుసహస్రనామ స్తోత్రం,హనుమాన్ చాలిసా మొదలగు వీటిలో పారాయణము చేయుటకు ఆశక్తి వున్న వారు ఈ క్రింది whatsapp nosకు మెసేజ్ పంపండి.

9666622467, 9493789468, 7093345771

Download app from google play store "Sarvam Sri Sai Seva Trust"